## అంబేద్కర్ అభయ హస్తం హామీలు అమలు చేయాలి



- హామీలను విస్మరిస్తే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వం
- దళిత,గిరిజన, ఆదివాసి జేఏసీ హెచ్చరిక

పెద్దపల్లి,ఆగస్టు26 (వుదయం ప్రతినిధి)

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం హామీలను వెంటనే అమలు చేయాలని,లేనిపక్షంలో రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వమని దళిత,గిరిజన, ఆదివాసి జేఏసీ నాయకులు బొంకూరి సురేందర్ సన్ని,కండెల వెంకటేశ్వర్లు తీవ్రంగా హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి కేబినెట్ సమావేశంలోనే వీటిని అమలు చేస్తామని హామీ ఇచ్చి,నేటికి మూడేండ్లు గడుస్తున్నా ఆచరణకు నోచుకోకపోవడంపై జేఏసీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బుధవారం చేవెళ్లలోని అదే కేవీఆర్ గ్రౌండ్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సంప్రదాయబద్ధంగా ఎరుకల నాంచారమ్మను సోది అడగడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా దళిత,గిరిజన, ఆదివాసి జేఏసీ నాయకులు బొంకూరి సురేందర్ సన్ని,కండెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగస్టు 26-2023న చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో దళిత,గిరిజన,ఆదివాసి ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పలు హామీలు గుప్పించిందని,ప్రతి ఎస్సీ,ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని,మూడు ఎస్సీమూడు ఎస్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని మొత్తం 12 అంశాలతో కూడిన డిక్లరేషన్‌ను ఆ సభలో మల్లికార్జున ఖర్గే,రేవంత్ రెడ్డి,దామోదర రాజనర్సింహ,మల్లు భట్టి విక్రమార్క,సంపత్ కుమార్, బెల్లయ్య నాయక్, నాగరిగారి ప్రీతంలు ప్రకటించారని గుర్తు చేశారు.

ఇచ్చిన మాట ప్రకారం ఈ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొంగు వెంకటేష్ గౌడ్,కండెల పెద్ద వెంకటేష్,మద్దెల భవాని,కళ్లేపల్లి రవి,వనం గంగయ్య,మిట్టపెల్లి రాధిక,వనం పుల్లయ్య,మిక్కిలి సుంకయ్య, జగన్నాధం మహేష్,జగన్నాధం శేఖర్,మ్యారడి అంజయ్య,వనం కావేరి,వనం లలిత,వనం పద్మ,మద్దెల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక చైతన్యం

- సిరికొండలో రాజరాజేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు 50 లక్షలు
- గ్రామాభివృద్ధితో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యం
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోరుట్ల ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సిరికొండ గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి మరో 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు గ్రామానికి గుడి బడి చెరువు గ్రామ పంచాయతీ వంటి మౌలిక వ్యవస్థలు ఎంత ముఖ్యమో గ్రామ ఆధ్యాత్మికతకు ఆలయాలు కూడా అంతే ముఖ్యమన్నారు పూర్వీకులు నిర్మించిన రాజరాజేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని పునరుద్ధరించాలనే గ్రామ ప్రజల కోరికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు

**దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల జీర్ణోద్ధరణ పునర్నిర్మాణం విస్తరణకు ప్రాధాన్యత ఇస్తోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు బాసర నుంచి భద్రాచలం వరకు పలు ప్రముఖ ఆలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని దేవాలయాల అభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు . గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్వతీ పరమేశ్వరుల చిత్రపటాన్ని ప్రస్తావించిన ఆది శ్రీనివాస్ శివుడి పరివారం మనకు ఐక్యతకు గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు నంది సింహం నాగదేవత ఎలుక వంటి పరస్పర వైరుధ్యాలు కలిగిన జీవులు కూడా శివుడి సన్నిధిలో ఒకే కుటుంబంలో భాగంగా ఉంటాయని వివరించారు అదే విధంగా గ్రామంలో నియోజకవర్గంలో ప్రజల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నా అభివృద్ధి విషయంలో అందరూ ఒక్కటిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఎన్నికల సమయంలో రాజకీయంగా ఎవరి అభిప్రాయాలు వారివి ఉన్నప్పటికీ మిగిలిన సమయంలో ప్రజా సంక్షేమం గ్రామాభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని కోరారు

**సనాతన సంప్రదాయాల పరిరక్షణకు కృషి**

సిరికొండలో రాజరాజేశ్వర స్వామి ఆలయానికి 50 లక్షల రూపాయలు ఎల్లమ్మ తల్లి ఆలయానికి 50 లక్షల రూపాయలు మంజూరు కావడం గ్రామ ప్రజలకు సంతోషకరమైన విషయమన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం తనకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు కలికోట సూరమ్మ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు గతంలో ప్రాజెక్టు కోసం 37 సార్లు నిరసనలు పాదయాత్రలు మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు గత ప్రభుత్వ హయాంలో శిలాఫలకాలు వేసినా భూసేకరణకు పనుల పురోగతికి అవసరమైన నిధులు అందలేదని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన తర్వాత కుడి ఎడమ కాలువల కోసం ఇప్పటివరకు సుమారు 80 కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు కాలువల నిర్మాణం పూర్తయితే కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి పరంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు రైతులకు సాగునీటితో పాటు నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు భవిష్యత్తులో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా మండల కేంద్రంలో 220 కేవీ సబ్ స్టేషన్ ను మంజూరు చేయించినట్లు తెలిపారు ప్రస్తుతం సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు ఆలయాల అభివృద్ధి ప్రజల విశ్వాసాల పరిరక్షణతో పాటు రైతుల సాగునీరు విద్యుత్ అవసరాలను తీర్చడం ద్వారా సిరికొండతో పాటు వేములవాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు



పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని,సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో .. పెద్దపల్లి జిల్లా కోర్టులో గౌరవ సునీత కుంచాల గారు, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పోస్టర్ ఆవిష్కరణ, అవగాహన సదస్సు సదాశయ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న కృషిని ప్రశంసించిన ప్రిన్సిపాల్ జడ్జ్ గారు.... 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా, 26.8.26 ఈ రోజు పెద్దపల్లి జిల్లా కోర్టులో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి మరియు పాలకుర్తి మండల అధ్యక్షుడు భీమనపల్లి పృథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ప్రారంభమై 18 సంవత్సరాలు దాటిందని, ఇప్పటివరకు 1642 నేత్రదానాలు ,160 శరీర దానాలు ,95 అవయవ దానాలు చేయించడం జరిగిందని అలాగే ఓదెల , అబ్బిడిపల్లి గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మరణానంతరం నేత్రదానం చేస్తామని ప్రతిజ్ఞ చేసి, అట్టి ప్రతిని కలెక్టర్ గారికి సమర్పించడం జరిగిందని వివరించారు. ఇప్పటివరకు పెద్దపల్లి జిల్లా మారుమూల ఓదెల మండలం లో 280 వరకు నేత్రj, అవయవ ,శరీర దానాలను చేసి రాష్ట్రంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సునీత కుంచాల గారు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లాలో ఆవిర్భవించి ,గత 18 సంవత్సరాలుగా నేత్ర అవయవ శరీర దానాలపై విశేష కృషి చేస్తుండడం పెద్దపల్లి జిల్లాకు గర్వకారణమని అన్నారు. .ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ స్వప్నారాణి గారు, (స్పెషల్ పోస్కో జడ్జి) గౌరవ భవాని గారు ( సీనియర్ సివిల్ జడ్జి) గౌరవ సరిత గారు నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బీమనపల్లి పృథ్వీరాజ్ క్యాతం మల్లేశం, డాక్టర్ వేణు, సంతోష్, పాల్గొనడం జరిగింది.

## యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి



రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్

పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)

యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అసెంబ్లీ, జిల్లా, మండల స్థాయి కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి మిట్టపల్లి వెంకటేష్ సూచించారు. బుధవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్ ముదిరాజ్, మంథని అసెంబ్లీ అధ్యక్షుడు చీమల సందీప్, రాష్ట్ర కార్యదర్శి మధుకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రౌతు మనోజ్‌కుమార్, గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్, దేవేందర్‌రెడ్డి, నాయకులు అరగొండ రాజ్‌కుమార్, వెలిశాల రాకేష్, రాకేష్ యాదవ్, గుర్రాల వాసు, అజయ్, పల్లెపు పూర్ణ, చొప్పరి కుమార్, గూడెపు సూర్యకిరణ్, అర్నకొండ సాగర్, పిల్లల వెంకటేష్, ఆకుల మనోజ్, గుర్రం అజయ్‌గౌడ్, ఉస్తెం వినయ్‌కుమార్, కొరుకంటి హరికిషన్, మ్యాదగోని నవీన్, మోటం రాజశేఖర్, మెరుగు అరుణ్‌కృష్ణ, మహమ్మద్ కాశిఫ్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)




ముస్లిం ల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త (సల్లేవా సల్లం) పుట్టినరోజు వేడుకలను పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని గత రెండు రోజులుగా ఎంబి గార్డెన్లో మర్కాజ్ మిలాత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం బుధవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి జామా మసీదు నుండి జండా చౌరస్తా, కమాన్, అయ్యప్ప టెంపుల్, బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు.

## వేములవాడలో ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు



వేములవాడ, ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి ) :

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా వేములవాడ పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరులు బుధవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ర్యాలీలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహపూరిత వాతావరణంలో ర్యాలీ కొనసాగింది,పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ సాగింది ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి,సోదరభావం,మానవత్వంపరస్పర గౌరవం వంటి సందేశాలను గుర్తుచేసుకుంటూ ముస్లిం సోదరులు వేడుకల్లో పాల్గొన్నారు,పలుచోట్ల ర్యాలీకి ప్రజలు స్వాగతం పలికారు, ర్యాలీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు,సీఐ వీరప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైరల్ ఫీవర్ ను లెక్కచేయకుండా విద్య చైతన్య యాత్ర

పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)




ఈరోజు శ్రీకృష్ణ సేవ - విద్యా చైతన్య యాత్ర కు సంఘీభావంగా యాదవ్ విద్యావంతుల వేదిక వ్యవస్థాపకులు, తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్, అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు గౌరవ శ్రీ చలకాని వెంకట్ యాదవ్ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ పోచబోయిన శ్రీ హరి యాదవ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఇంచార్జ్ గౌరవ శ్రీ మేకల మల్లేశం యాదవ్ గార్లు జూలపల్లి మండల కేంద్రంలో ఉన్న యాత్ర నిర్వహిస్తున్న శ్రీకృష్ణ మాలాధారకులు మారం తిరుపతి యాదవ్, మేకల నరసయ్య యాదవ్ గార్లను కలిసి మీరు చేస్తున్న ఒక మహా యజ్ఞం లాంటి కార్యక్రమాన్ని ఈ యాత్ర తెలంగాణ రాష్ట్రంలోని మార్గదర్శకంగా నిలుస్తుందని ఇదొక అద్భుత ప్రయోగం అని మనలో ఉన్న అట్టడుగు వర్గాలకు విద్యను చేరవేయాలి వారిని విజ్ఞానవంతులను చేయాలని గొప్ప సంకల్పయాత్రగా మిగులుతుందని ఈ యాత్ర తెలంగాణ వ్యాప్తంగా కూడా వ్యాప్తం కావాలని యాదవులలో గొప్ప చైతన్యానికి నాంది అని కొనియాడారు... యాత్ర నడిపిస్తున్న వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామ అధ్యక్షుడు కొమ్మ ఐలయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు మల్లెత్తుల కనకయ్య యాదవ్, కోశాధికారి మారం వెంకటరమణ యాదవ్ లు పాల్గొన్నారు

## శ్రావణమాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రతం



కోరుట్ల ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల మండలం అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం సామూహిక శ్రీ వేంకటేశ్వర స్వామి వ్రతం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి వైదిక నిర్వహణలో వేదమంత్రాలు చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు పూజా కార్యక్రమం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల సౌకర్యార్థం కోరుట్ల పట్టణానికి చెందిన తనుగుల రాజశేఖర్ మాధవి కట్ల శివకుమార్ కల్పన దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఏతిరాజం నర్సయ్య మాజీ ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికె రాములు చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో డాక్టర్ మతా రెడ్డి & ట్రినిటీ విద్యాసంస్థలు చైర్పర్సన్ దాసరి ప్రశాంత్ రెడ్డి

పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామ సర్పంచ్ ఆకుల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ నూతన గృహప్రవేశ వేడుకకు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి గారు, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి గారు హాజరై నూతన దంపతులకు / కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచ్ ఆరేపల్లి వెంకట్రాజ్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతిరావు, వేణుగోపాలరావు, వార్డు సభ్యులు వేల్పుల సంతోష్‌రావు, శ్రీనాథ్,సంతోష్,బుర్ర సందీప్,సాయి నాయకులు ఉన్నారు..

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం



పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)

ఓదెల మండలం మడక గ్రామంలో మరియు ఎలిగేడు మండలం లాలపల్లి, ధూళికట్ట గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.5 లక్షల నిధుల మంజూరుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్లను" బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం రోజున పలు వివాహ శుభ కార్యాలల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు. కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు మరియు సింగిల్ విండో చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీక పెద్దపల్లి

జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో జ్యూస్ పంపిణీ

పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)

జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో మైనార్టీలు నిర్వహించిన ర్యాలీ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జ్యూస్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. హిందూ, ముస్లిం సోదరులంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తున్నారని తెలిపారు. పట్టణంలో కొనసాగుతున్న ఈ ఐకమత్యం,సోదరభావం ఇలాగే కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎఫ్ బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్, మెహరాజ్, కొలిపాక కృష్ణ, షఫీ, కుక్క అశోక్, నూనె వెంకటేష్, వేల్పుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పదును పెట్టేలా ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి ఆగస్టు 26 (వుదయం ప్రతినిధి)



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్‌లో కోచ్ బొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఆర్ టేబుల్ టెన్నిస్, చెస్ స్పోర్ట్స్ అకాడమీని బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో కలిసి అకాడమీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి, ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. సుల్తానాబాద్ లో టేబుల్ టెన్నిస్, చెస్ క్రీడకు ప్రత్యేకంగా అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా స్థానిక విద్యార్థులు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడం అజయ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వర ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్,గరిగె శ్రీనివాస్ నీరుకుళ్ల సర్పంచ్ సతీష్, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్‌శెట్టి తిరుపతి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, కుమార్, కిషోర్, జగిత్యాల టేబుల్ టెన్నిస్ కోచ్ శ్రీకాంత్, కరీంనగర్ టేబుల్ టెన్నిస్ కోచ్ గౌతమ్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇక్బాల్, కోశాధికారి గోపీకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, వెంకటేష్, శేఖర్, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రఘునాథపాలెం మండలం జింకలతాండలో 13 ఎకరాల్లో గురుకుల పాఠశాల
- నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి

ఖమ్మం వుదయం బ్యూరో, ఆగస్టు 26



గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు. విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ,నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు. తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యల కోసం ఏఐటీయూసీ సమరశీల పోరాటాలు

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- భువనగిరిలో కదం తొక్కిన కార్మికులు
- 3వ మహాసభ సందర్భంగా భువనగిరిలో భారీ ర్యాలీ

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి




కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు.శుక్రవారం భువనగిరి సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఏఐటీయూసీ యాదాద్రి భువన గిరి జిల్లా 3 వ మహాసభ లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశంలో ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటియుసి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల్ని తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. పెట్రోల్ ,వంట గ్యాస్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్ల ధనవంతులు మరింత ధనవంతులుగా పేదవారు మరింత పేదవారిగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక లోకం కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ భారతదేశంలో 1920 అక్టోబర్ 31 ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు .స్వాతంత్రానికి పూర్వమే కార్మిక చట్టం, ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాధాల చట్టం ,కనీస వేతన చట్టం, సాధించుకోవడం జరిగింది . బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయుటకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితము చేసి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర సాధనే ధ్యేయంగా వీరోచిత పోరాటాలు చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. పని గంటల పెంచి కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడే విధంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు మారుస్తుందని ఆరోపించారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, బండారపు వెంకటేశ్ సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్ల కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, చెక్క వెంకటేశ్,జిల్లా నాయకులు జి వెంకటేష్, పిల్లి శంకర్, బి మల్లేష్, ఇంజా హేమలత,ఎస్ సబిత,సామల శోబన్ బాబు , సామల భాస్కర్ ముంతాజ్ బేగం, చిలివేరు అంజయ్య, పల్లె శ్రీనివాస్ పుట్ట రమేష్, బి నరసింహ,ch మల్లేష్, లక్కి,నిర్మల, జగన్, కృష్ణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా జూనియర్ కాలేజ్ నుండి పట్టణంలో భారి ర్యాలీ నిర్వహించడం జరిగింది.